# అనుకోని అవరోధాలు ::

రచన:
"రామ్ శ్రీ"

"రేపు 16 వ తేదీన పదహారు రోజులపండుగ అల్లుని పంపాల్సింది" అని మామగారు కబురంపారు. గోపీ ఎంతో సంబర పడ్డాడు... పెళ్ళినాడు కూడా అంత సంతోషపడలేదు. కారణమూహించలేక పోయారు ఎవరూ?...అదీ తండ్రివద్ద కెళ్ళింది. ఎగిరిపడ్డాడు. తండ్రి.

"అయిపోయిందేదో అయిపోయింది. యిప్పుడనుకుంటే ఏం లాభం...అందరూ ఆడ పిల్లలు కలవాళ్లే...ఒకర్ని ఉసురుపెత్తే మనకు వచ్చేలాభం శూన్యం. అదే అవమానం మనకుజరిగితే ఎంత బాధ పడ్తామో ఆలోచించుచు నాన్నా," ఎంతో వినయంగా చెప్పేసరికి తండ్రికి అగ్నిలో పోసినట్లయింది- అగ్నిదేవుడుకి వాయుదేవుడు సాయం అయినట్లయింది-

"నీకేం చెప్తావ్ యిటువంటి అరకతరక పనులు మనం చేయం. అనుకున్నలాంఛనాలన్నీ జరిపిస్తాం... అంతేగాని..." కసుర్తూ అనేసరికి గోపీ తలదించి...

"యిప్పుడు జరగవల్సినపని..." అమ్మాయినితీసికొని రావడం - యింట్లో పెట్టుకోవడం - యికపంపకపోవడం - యిదేగాజరిగేవని అనుకొని తండ్రి యిపు ఓరగా చూస్తూన్నాడు కాని అలాంటి దేమీ జరుగలేదు పోగా..." దేనికీ

"వారికింటికి పోకపోవడమే" కఠినంగా శాసించాడు

గోపీని కించపర్చినట్లయింది - ఏం మాట్లాడ్డానికి పాలుపోలేదు -

సరిగ్గా పెళ్లయి వారం రోజులు దాటింది - అప్పుడే ఆ యింటి మీద కాకి యీ యింటి మీద వాలకూడదు- ఎందుకో? ఏమిటో?...అనుమానాలు మొదట్లోనే దీర్చుకోండి - శుభకార్యాలుల్లో ఏదో చిన్న పొరబాట్లురావడం సహజం. వాటిని అటువారో యిటువారో సర్దుకోని పోవాలి - లేకపోతే యిద్దరిది ఒరిగేదేమీ లేదు... కాని తనకలా జరుగలేదు. యిద్దరిలోఎవొక్కరూ తగ్గలేదు. ఇద్దరూ భీష్మించుక మార్చుకున్నారు - తనూ ఆ పీటలమీద కూర్చున్నాడు తేరిపారచూస్తూ - కొత్త పెళ్లికూతురు కళ్లనీరు గ్రుక్కుకుంటూ తలవంచుకొని కూర్చుంది - తనకూ దిగులేసింది. ఓ అమాయికప్రాణాలను తన వియ్యంకుల్లిద్దరూ బాధపెడ్తున్నారని.

ఎందుకో తను ఆవిడ వయిపు చూచాడు. అదే సమయానికి ఆవిడ తనవైపే జూచింది. అందులో తన్నేం చేస్తారు?...అనే మాటలు ద్యోతకమౌతున్నాయ్-తను "ఏంఫర్వాలేదు. నేనున్నాగా ధైర్యంగా ఉండు అన్నట్లు చూచాడు - యీ సంజ్ఞభాష ఎవ్వరికీ అర్ధంకాలేదు - వారిద్దరికి తప్పితే -

కొద్దినిముషాలు గడిచినయ్...ఏం సంప్రతించుకున్నారో ఏమో - "సరే! కానివ్వండి" వినీ వినపడకుండా అనడంతో తండ్రి అప్పటికి జరగాల్సిన పనులన్నీ అయిపోయాయి.

వారం రోజులలో జరగాల్సిన వాంచనలన్నీ జరిగాయి - కాని?...ఈ పదహారు రోజులపండుగ? ఏలా పోవడం?...

"ఆయితే జవాబు అయినా రాస్తారా?" - మర్యాద కదా అన్నట్లు తండ్రి కళ్లల్లోకి చూచాడు - అయనెటో ఆలోచిస్తున్నట్లున్నారు - "ఉహు"-అన్నాడే కాని మళ్లీ తమాయించుకొని "అలాంటిదేమీజరగదు-" వీరికి తోడు జవాబు కూడానా?" - అన్నాడు కస్సుబుస్సులాడ్తూ !-

"సరే! మీ యిష్టం !" - అనగల్గాడు గోపీ...ఏమిటీ చేయ్యడానికి తోచలేదు. తండ్రి మంకుపట్టు వదలడం లేదు. పెళ్లవుతోన్న పడ్డ సంబరం - ఎన్నాళ్లో నిలవలేదు - కారణం? - తన తండ్రి - వారిచేసిన పనేమిటి? - ఏదో పొరబాట్లు జరగకుండా వుంటాయా?"-

## 2

"గోపీ" - తండ్రి గట్టిగా కేకేశాడు.

ఎన్నిసార్లు పిల్చినా 'వూరికినే'అనుకున్నగోపీ గట్టిగా పిల్చేసరికి ఉలిక్కిపడి 'ఆ! వస్తున్నా!" అంటు తండ్రి వద్దకు భయపడ్తూ వెళ్లాడు.

"ఏమీ లేదు ! తెనాలిలో అమ్మాయిని సంబంధముందట పోయిరాకూడదు! అబ్బాయిని చూచి - వచ్చి అమ్మాయిని చూచిపొమ్మను - అంతే" - అన్నాడు-

'తెనాలి' మాట వినేసరికి గోపీప్రాణం లేచివచ్చింది- అదే తన అత్తగారు ఊరు పోయిరావచ్చు - మనస్సులో అనుకొని ఉదయమే వెళ్తాను'' అన్నాడు-

గోపీ సాయంత్రం తగిన ఏర్పాట్లు అన్నీ చేసికొన్నాడు - అని మర్చిపోకుండా అన్ని సర్దుకున్నాడు- ఏమేమి చేయాల్సింది - కార్యక్రమం నిర్ణయించుకొన్నాడు-

''అన్నయ్యా చూడమ్మా ఏమంటున్నాడో!... '' అమ్మవంక చూస్తూ అన్నమాటలు విని అవిడందుకొని'' గోపీ పోనియిరా దాన్ని నీవు పోయే పనేమిటో చూసికోరాదూ!'' అంది-

గోపి నవ్వుతూ అన్నాడు- ''అదికాదమ్మ! మన అల్లుడు ఏలాంటి వాడో వర్ణిస్తున్నానమ్మా!''- అన్నాడు-

రాత్రి తెల్లవార్లు నిద్రే పట్టలేదు గోపికి - ఆలోచిస్తు పడుకున్నాడు- ఇంతలో సన్నగా మాటలు వినిపించాయి.

'' అవును నేనేపోదలచుకున్నాను - వీరయ్యగారు కూడా నేను పోతేనే బావుంటుందన్నారు-అందు చేత నేపోదలచుకున్నాను - అబ్బాయితో చెప్పనేలేదు - '' అన్నాడు తండ్రి-

''ఫర్వాలేదు - తెల్లవారు ఝామునే లేపకపోతే సరి - అది కాకపోయినా నేచెప్తాలే!'' తల్లి అంటున్న మాటలు - వినిపించినయ్. కాని తను వేసికొన్నప్లానంతా భగ్నమయింది - ఏమిటో? ప్రతిదానికి లాంటి అడ్డంకులు గల్గుతున్నయ్ - ముసిగిపెట్టుకొని పడుకున్నాడు - తెల్లవారింది.

'' ఒరేయ్! గోపీ! నా మాటవిని వెళ్లిరారా పెళ్లికొడుకు నీ స్నేహితుడన్నావ్ - కొంచెం పోయి చెప్పదూ! ... వియ్యంకునితో చెప్పినావినందే ఆమాత్రం ఉండొచ్చు! అందరం ఆడపిల్లలంకల వాళ్లం ... '' అన్నాడు తండ్రి -

గోపి విచారవదనుడయి వున్నాడు - తండ్రి అంటున్న మాటలు విన్నాడు. తనేం మాటలాడ్తాడు. ఆ నాడు తన మామగారు బ్రతిమాల్తుంటే - తన తండ్రి ఏం జేశాడు? - ఆకాశంవంక చూచాడు - ఈ నాడు? -

'' ఏమిటో యీ యింట్లో నా మాట వినే వాళ్ళే లేరు అందరూ ఎవరిష్టము వచ్చినట్లు వారు వుంటారు - '' వినుకొంటున్నాడు -

'' నాన్నా! నే చెప్పవల్సిన వాణ్ణికాను - కాని ఆ నాడు మామగారు వచ్చారు - యీ నాడు మనం వెళ్లాం - కాని? '' అంటున్నమాటలు పూర్తిగాక మునుపే

'' అవున్రా! శుభకార్యాలలో పొరపాట్లు జరుగుతుంటయ్. ఎవరో వారు సర్దుకొని పోవాలి - అంతే - అయినా నేపోయివస్తా - తెనాలిపోయి '' - అంటూ వెళ్లిపోయాడు - గోపీ ఏమి మాట్లాడలేదు - ఇదంతా గోపీ ఆడిన నాటకమని వాళ్లకేం తెల్సు! ...

